క్లుప్తంగా

అధికారుల నిర్లక్ష్యంతో మునిగిన పంట


కొండతామరపల్లిలో పంట పొలాల్లోకి చేరిన వరద నీరు


కాలువ కప్పేయడంతో రోడ్డు పక్క నుంచి పొంట పొలాల్లోకి ప్రవహిస్తున్న వరదనీరు

గంట్యాడ: హైవే అధికారుల నిర్లక్ష్యం కారణంగా పంట పొలాలు నీట మునిగాయి. కొండ తామరపల్లి వద్ద ఇరిగేషన్ కాలువ కప్పివేసి '516–ఈ' రోడ్డును నిర్మించారు. ఇరిగేషన్ కాలువ కప్పేసిన సమయంలోనే రైతులు రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకుని, హైవే అధికారుల తీరుపై మంత్రి బొత్స సత్యనారాయణ, ఎమ్మెల్యే అప్పలనరసయ్యకు ఫిర్యాదు చేశారు. ప్రత్యామ్నాయంగా సీసీ డ్రైన్ నిర్మిస్తామని హైవే అధికారులు అప్పట్లో చెప్పారు. కానీ ఇప్పటి వరకు నిర్మించలేదు. దీంతో బాపన బంద నుంచి వచ్చిన వరద నీరు రైతుల పొలాల్లోకి ఉధృతంగా ప్రవహించడంతో పంట పొలాలు నీట మునిగాయి. పంట నీట మునగడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హైవే అధికారులు సీసీ డ్రైన్ నిర్మించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని రైతులు వాపోతున్నారు.

ఆహార పొట్లాల పంపిణీ


ఆహార పొట్లాలు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

గజపతినగరం: తుపాను ప్రభావం వల్ల స్థానిక జయంతి కాలనీలో లోతట్టు ప్రాంతంలో ఉన్న పూరి పాకల చుట్టూ వరద నీరు చేరడంతో అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బీజేపీ నాయకులు ఆ కాలనీని బుధవారం సందర్శించి 200మందికి ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ సర్ది దుర్గారావు, ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఆరిశెట్టి ఏడుకొండలు, జిల్లా కార్యదర్శి ఎం.భారతి, మండల ప్రధాన కార్యదర్శి బూడి రామకృష్ణ, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పి.గౌరి,ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అమృత హస్తం పథకానికి ఆర్థిక సహకారం


గోవిందరాజులకు నగదు అందజేస్తున్న దాతలు

చీపురుపల్లి: స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చీపురుపల్లి సేవా కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల ప్రారంభించిన శాశ్వత అమృత హస్తం పథకం నిర్వహణకు ఆర్థిక సహకారం లభించింది. పట్టణంలోని జి.అగ్రహారానికి చెందిన ఎల్.ఆదిబాబు తన భార్య రిటైర్డ్ ఉపాధ్యాయిని రమణమ్మ జ్ఞాపకార్థం రూ.10 వేల నగదును పథకం పథకం నిర్వాహకులు బి.వి. గోవింద రాజులకు బుధవారం అందజేశారు. అలాగే చీపురుపల్లి కళింగ కోమటి సంఘం రూ.8,830 అందజేసింది. గోవిందరాజులు మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగుల సహాయకులకు భోజన వసతి కల్పించేందుకు ఈ పథకం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దాతల సహకారంతో నిరంతరం ఈ కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు చెప్పారు. వి.వి.నారాయణమూర్తి, మీసాల కృష్ణమూర్తి, ఎల్.ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆర్థికాభివృద్ధే ధ్యేయం

జామి: పేదల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ఎంపీపీ సబ్బవరపు అరుణ, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు గొర్లె రవికుమార్, అన్నారు. లొట్లపల్లి గ్రామంలో 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం బుధవారం నిర్వహించారు. సచివాలయం వద్ద సంక్షేమపథకాల బోర్డును ఆవిష్కరించిన అనంతరం గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. గ్రామంలో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. డీసీసీబీ డైరెక్టర్ పొంద్రంకి సంజీవి, సర్పంచ్ జన్నేల సింహాచలం, నాయకులు కిలారి సూర్యారావు, జన్నేల సూరిదేముడు, వాసు తదితరులు పాల్గొన్నారు.

గొట్లాంలో ఇంటింట ప్రచారం

బొండపల్లి: 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమంలో భాగంగా మండలంలోని గొట్లాం గ్రామంలో పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ చైర్మన్ మహంతి రమణ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింట ప్రచారం నిర్వహించారు. వైస్ ఎంపీపీ మీసాల సరోజిని, వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకులు మీసాల తులసీరాం, గృహసారథులు, తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతను ముంచేసిన మిచాంగ్

- వేల ఎకరాల్లో నీటమునిగిన పంట
- నష్టాన్ని అంచనా వేస్తున్న అధికారులు
- అన్నదాతకు అండగా ఉంటామని అధికారులు, ప్రజాప్రతినిధుల భరోసా


కొత్తవలస: సాంబయ్యపాలెం గ్రామ సమీపంలో వరి కుప్పల చుట్టూ నిలిచిన వరదనీరు

మిచాంగ్ తుపాను నేపథ్యంలో ఎస్.కోట, గజపతినగరం, చీపురుపల్లి నియోజకవర్గాల వ్యాప్తంగా మంగళవారం, బుధవారం కురిసిన వర్షాలు అన్నదాతకు అపారనష్టాన్ని మిగిల్చాయి. వేల రూపాయల పెట్టుబడి పెట్టి, ఆరుగాలం శ్రమించి సాగుచేసిన వరి పంట కొద్ది రోజుల్లో ఇంటికి చేరుకుంటుందనుకునే సమయంలో కురిసిన భారీ వర్షం నిలువునా ముంచేసింది. వేల ఎకరాల్లో పంట నీట మునిగింది. ముందుగా వరినాట్లు వేసిన కొద్దిమంది రైతులు కోతలు చేసి వరి నూర్పులు చేసినప్పటికీ, అధికశాతం రైతులు ఇటీవలే కోతలు చేసి చేనును కల్లాల్లో కుప్పలుగా పెట్టారు. వీటి చుట్టూ వరదనీరు నిలిచిపోవడంతో పంట పాడైపోయే అవకాశం ఉందని రైతులు చెబుతు న్నా రు. కొన్ని చోట్ల చేనును కుప్పలుగా పెట్టకపోవడంతో వరి పనలు పూర్తిగా తడిసి ముద్దయ్యాయి. వరితో పాటు మినుము,పెసర,మొక్కజొన్న, బొప్పాయి, అరటి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. మంగళవారం రాత్రి వీచిన ఈదురుగాలులకు పలుగ్రామాల్లో విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. బుధవారం ఉదయం నుంచే అధికారులు సహాయక చర్యలు ముమ్మరం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పంటనష్టాన్ని పరిశీలించారు. అధైర్యపడొద్దని, ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. పంటను కాపాడుకునే విధానాలపై వ్యవసాయశాఖ సిబ్బంది రైతుల కు అవగాహన కల్పించారు.

– గజపతినగరం/చీపురుపల్లి/ శృంగవరపుకోట
సాక్షి నెట్‌వర్క్


వేపాడ: పి.కె.ఆర్.పురం-గడబవలస రోడ్డుకు పడిన గండి


చీపురుపల్లిరూరల్: పేరిపిలో తడిచిన వరికుప్పలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి రామారావు


గజపతినగరం: మర్రివలసలో వరి కుప్పల చుట్టూ నిలిచిన వరద నీరు


మెరకముడిదాం: సోమలింగాపురంలో తడిసిన వరిపనలు


గజపతినగరం: చంపావతి నది ప్రమాదకరంగా ప్రవహిస్తుండడంతో గ్రీన్‌ఫీల్డ్ హైవే వారు వేసిన తాత్కాలిక రోడ్డు మీదుగా వరదనీటిలో రాకపోకలు సాగిస్తున్న మర్రివలస గ్రామస్తులు


మెంటాడ(గజపతినగరం రూరల్): కాలంరాజుపేటలో నీటమునిగిన వరికుప్పలను పరిశీలిస్తున్న ఏడీఏ మహారాజన్, తహసీల్దార్ అరుణ


బొండపల్లి: బొండపల్లికి సమీపంలోని వరిపొలంలో మోకాలు లోతు వరకు నిలిచిన వరద నీరు


గంట్యాడ: తామరాపల్లి జంక్షన్ వద్ద నీట మునిగిన వరి కుప్పలు


కొత్తవలస: వర్షం నీటిలోమునిగిపోయిన పంటను చూపుతున్న చిన్నిపాలెం రైతులు


లక్కవరపుకోట: కళ్లేపల్లిలో నీట మునిగిన వరి కుప్పలు


లక్కవరపుకోట : నిడుగట్టు గ్రామంలో పంటలను పరిశీలిస్తున్న తహసీల్దార్ కల్యాణచక్రవర్తి, నాయకులు గేదెల శాంత, తదితరులు


బొండపల్లి: కనిమెరకలో వరి కుప్పలను పరిశీలిస్తున్న తహసీల్దార్ ప్రసాదరావు,అధికారులు


వేపాడ: దబ్బిరాజుపేటలో తడిసిన వరిపనలను పరిశీలిస్తున్న తహసీల్దార్ ప్రసన్నకుమార్, ఎంపీడీఓ కూర్మనాథపట్నాయక్, ఏఓ యశ్వంతరావు


లక్కవరపుకోట: నిడుగట్టు గ్రామంలో నీటి మునిగిన పంటను పరిశీలిస్తున్న ఏడీ విజయ, ఏఓ స్వాతికుమారి


జామి: తాండ్రంగి గ్రామంలో కల్లాల్లో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ హేమంత్ కుమార్, ఏఓ కిరణ్‌కుమార్



గంట్యాడ: పెదవేమలిలో రైతులకు సూచనలు చేస్తున్న వ్యవసాయ సిబ్బంది


గుర్ల: కెల్లలో తడిసిన వరి పనలను పరిశీలిస్తున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు, నాయకులు సూర్యనారాయణ రాజు, సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీ తిరుపతిరావు


ఎస్.కోట: శివరామరాజుపేటలో తడిసిన వరిపంటను చూపిస్తున్న రైతులు

అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుద్దాం

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాలలు, పార్టీ కార్యాలయాల్లో, వివిధ సంఘాల ఆధ్వర్యంలో అంబేడ్కర్ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.


గజపతినగరం: గజపతినగరంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య

– గజపతినగరం/చీపురుపల్లి/దత్తిరాజేరు /బొండపల్లి/గుర్ల/ కొత్తవలస/ చీపురుపల్లిరూరల్(గరివిడి)/జామి/వేపాడ/శృంగవరపుకోట


చీపురుపల్లిరూరల్(గరివిడి): వెదుళ్లవలస ఎస్సీ కాలనీలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న స్థానికులు


గజపతినగరం: గజపతినగరంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న దళిత సంఘం నేతలు


చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళుర్పిస్తున్న తహసీల్దార్ గోవింద్, ఎంపీడీఓ భాస్కరరావు,ఎస్ఐ దామోదరరావు


జామి: తహసీల్దార్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న తహసీల్దార్ హేమంత్‌కుమార్, ఉద్యోగులు


జామి: జామిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నినాదాలు చేస్తున్న దళిత సంఘం నేతలు


చీపురుపల్లి: చీపురుపల్లిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న స్థానిక సర్పంచ్ సుధారాణి, వైఎస్సార్‌సీపీ నాయకులు


చీపురుపల్లి: ఎంపీడీఓ కార్యాలయంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అంబేడ్కర్ ఆశయ సాధన సమితి సభ్యులు, అధికారులు


వేపాడ: వేపాడలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దళిత సంఘం నేతలు


కొత్తవలస: తహసీల్దార్ కార్యాలయంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న తహసీల్దార్ శ్రీనివాసమిశ్ర


కొత్తవలస: కొత్తవలస మూడు రోడ్ల జంక్షన్ వద్ద అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


గుర్ల: తహసీల్దార్ కార్యాలయం వద్ద అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, అధికారులు


దత్తిరాజేరు:పెదమానాపురంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న జెడ్పీటీసీ రాజేశ్వరి


దత్తిరాజేరు: మరడాంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దళిత సంఘం నాయకుడు కృష్ణ,తదితరులు


బొండపల్లి: బొండపల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎంపీపీ చలం నాయుడు, జైభీమ్ సేవా సంఘం అధ్యక్షుడు ఎర్రయ్య

'ఆడుదాం ఆంధ్ర'పై అవగాహన


శింగరాయిలో 'ఆడుదాం ఆంధ్ర' పై అవగాహన కల్పిస్తున్న ఈఓపీఆర్డీ ఉమ, సర్పంచ్ వెంకటరావు

వేపాడ: 'ఆడుదాం ఆంధ్ర' క్రీడా టోర్నమెంట్‌పై మండలంలోని శింగరాయి గ్రామస్తులకు ఈఓపీఆర్డీ ఉమ, గ్రామ వలంటీర్లు సర్పంచ్ నిరుజోగి వెంకటరావు ఆధ్వ ర్యంలో బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఈఓపీఆర్డీ ఉమ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్ర' పేరిట క్రీడాపోటీలు నిర్వహి స్తోందని చెప్పారు. కబడ్డీ, ఖోఖో, క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్ తదితర పోటీలను మహిళలు, పురుషులకు వేర్వేరుగా ఈనెల 15వ తేదీ నుంచి సచివాలయాల స్థాయిలో నిర్వహించనుందని చెప్పారు. 15 నుంచి 60 ఏళ్లలోపు వారంతా ఈ పోటీలకు అర్హులని, ఆసక్తి ఉన్నవారంతా సచివాలయంలో పేర్లు రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. అంతకుముందు గ్రామ సచివాలయంలో గృహనిర్మాణలపై సచివాలయ సిబ్బందితో ఈఓపీఆర్డీ సమీక్ష నిర్వహించారు.అలాగే వేపాడ ఆర్బీకేలో ఎంఈఓ బాల భాస్కరరావు వలంటీర్లకు 'ఆడుదాం ఆంధ్ర' పై అవగాహన కల్పించారు.

మిల్లులకు ధాన్యం తరలించండి

- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే అప్పలనరసయ్య


దత్తిరాజేరు: అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

దత్తిరాజేరు: వరి నూర్పులు పూర్తి చేసి రైతులు కల్లాల్లో నిల్వచేసిన ధాన్యాన్ని ఆఫ్‌లైన్‌లో మిల్లులకు తరలించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అధికారులను ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో తుపానుపై బుధవారం సమీక్ష నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాను నేప థ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. తుపాను తీవ్రత తగ్గిన తర్వాత ప్రజాప్రతినిధులతో రెవెన్యూ, పౌరసరఫరా, వ్యవసాయ అధికారులు సమన్వయం చేసుకొని ధాన్యం సేకరణకు సంబంధించిన అన్ని ప్రక్రియలను పూర్తి చేయాలని ఆదేశించారు. వర్షానికి తడిసిన, ముక్కిన ధాన్యంలో తేమశాతం ఎక్కువ ఉండే అవకాశం ఉందని, మిలర్లతో మాట్లాడి రైతులను ఇబ్బందుల కు గురిచేయకుండా ధాన్యం కొనుగోలు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఏఓ అనురాధకు సూచించారు. గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు విరిగిన చోట వెంటనే కొత్త స్తంభాలు వేసి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఏఈ ఆదిత్యకు సూచించారు.

అర్హులకు శాశ్వత భూపట్టాలు

2003 సంవత్సరానికి ముందు నుంచి అసైన్డ్, డీపట్టా భూములను సాగు చేసుకుంటున్న వారికి శాశ్వత భూపట్టాలు అందజేయనున్నట్లు ఎమ్మెల్యే అప్పలనరసయ్య తెలిపారు. మండలం లో పట్టాలకు అర్హులను గుర్తించాలని అధికారులు, నాయకులకు ఆయన సూచించారు. గ్రామాల వారీగా అర్హత ఉన్న వారు తహసీల్దార్ రమేష్‌కు జాబితా అందజేస్తే, ఆయన పరిశీలించి పట్టాలు అందజేస్తారని చెప్పారు. ఎంపీపీ గేదెల సింహాద్రిఅప్పలనాయుడు, జెడ్పీటీసీ రాతు రాజేశ్వరి, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, వైస్ ఎంపీపీలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాపాక కృష్ణమూర్తి, జేసీఎస్ కన్వీనర్ ఫణీంద్రుడు పాల్గొన్నారు.

పంట నష్టాన్ని అంచనా వేయండి

గజపతినగరం: నియోజకవర్గంలో తుపాను ప్రభావంతో పంటలకు సంభవించిన నష్టంపై వ్యవసాయ, రెవెన్యూశాఖ అధికారులతో నివేదికలు సిద్ధం చేయిస్తున్నామని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య తెలిపారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులు ఇప్పటికే క్షేత్రస్థాయిలో పంటనష్టాలను పరిశీలించడం ప్రారంభించారని చెప్పారు. నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. గ్రామాల్లో వరి నూర్పులు పూర్తి చేసిన రైతుల నుంచి ధాన్యం సేకరించి, మిల్లులకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బూడి వెంకటరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కరణం ఆదినారాయణ, పురిటి పెంట వైస్ సర్పంచ్ మండల సురేష్, నాయకులు రేగ సురేష్(గోవింద), నానాజీ, రాముదాయుడు, లక్ష్మునాయుడు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
విజయనగరం
9951602843
Office mail : vzmadvt@gmail.com